# సేవాభారతి – తెలంగాణ

## రి.నెం.3136/90

# వార్షిక నివేదిక : 2019 - 2020

సమాజంలోని అవిద్య, అజ్ఞానం, అనారోగ్యం, అసమానతలను తొలగించి, సమాజాన్ని చైతన్యవంతం చేసి, నవభారత నిర్మాణం కొరకు 29 సం॥లుగా ఆరోగ్యం, విద్య, సామాజిక, స్వావలంబన మున్నగు విషయాలలో వివిధరకాల సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ, సమాజంలోని నిరాశ్రిత, నిరుపేద మరియు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడినవారి సమగ్రాభివృద్ధికి సేవాభారతి కృషి చేస్తున్నది. వరదలు, తుఫాన్లు, భూకంపం వంటి ప్రకృతి భీభత్సాలలో సహాయ పునరావాస సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ ఆపన్నులకు కొండంత అండగా నిలుస్తున్నది. సేవాభారతి స్వయంగా సేవాకార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సేవాసంస్థలకు సరియైన మార్గదర్శనం చేస్తూ సమాజ సర్వాంగీణ వికాసం కొరకు పాటుపడుచున్నది.

**సేవాభారతి మార్గదర్శనంలో నిర్వహించబడుచున్న వివిధ సేవాకార్యక్రమాలు :**

- **మొత్తం ఉచిత వసతి గృహాలు - 15** — **మొత్తం విద్యార్థులు : 577**

- **నిరాశ్రిత వసతి గృహాలు - 3** — **మొత్తం విద్యార్థులు : 154**

1. వైదేహీ ఆశ్రమం, సైదాబాద్, హైదరాబాద్ – బాలికలు : 82
2. వాత్సల్య సింధు, మౌలాలి, హైదరాబాద్ – బాలురు : 50
3. శ్రీ వివేకానంద ఆవాసం, భైంసా, నిర్మల్‌జిల్లా – బాలురు : 22

- **షెడ్యూల్డ్ కులాలవారి ఉచిత వసతి గృహం - 1** — **మొత్తం విద్యార్థులు : 41**

1. శ్రీ వాల్మీకి ఆవాసం – జగిత్యాల, జగిత్యాల జిల్లా – బాలురు : 41

- **షెడ్యూల్డ్ తెగల (గిరిజన) ఉచిత వసతి గృహాలు - 3** — **మొత్తం విద్యార్థులు : 131**

1. ఏకలవ్య ఆశ్రమం – మంచిర్యాల్, మంచిర్యాల్ జిల్లా – బాలురు : 37
2. శ్రీ వ్యాస ఆవాసం – హన్మకొండ, వరంగల్ జిల్లా – బాలురు : 70
3. వనవాసి వికాస కేంద్రం – బూర్గంపాడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా – బాలురు : 24

- **బాల కార్మికుల ఉచిత వసతి గృహం - 1** — **మొత్తం విద్యార్థులు : 81**

1. సాందీపని ఆవాసం, బండమీదిపల్లె, మహబూబ్‌నగర్ – బాలురు : 81

● **మారుమూల గ్రామీణ, నిరుపేద ప్రతిభగల విద్యార్థుల ఉచిత వసతి గృహాలు - 5** **మొత్తం విద్యార్థులు : 142**

1. స్వామి వివేకానంద ఆవాసం, రామాయంపేట, మెదక్ జిల్లా - బాలురు : 65
2. శ్రీ నచికేత ఆవాసం, కిసాన్‌నగర్, నిజామాబాద్ జిల్లా - బాలురు : 15
3. శ్రీ అరవింద ఆవాసం, సూర్యాపేట, సూర్యాపేట జిల్లా - బాలురు : 22
4. శ్రీ వివేకానంద ఆవాసం, కోదాడ, సూర్యాపేట జిల్లా - బాలురు : 21
5. శ్రీ మాధవ ఆవాసం, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా - బాలురు : 19

● **ఇంటర్మీడియట్ మరియు వృత్తివిద్యా విద్యార్థుల వసతి గృహాలు - 2**

**మొత్తం విద్యార్థులు : 28**

1. శ్రీ విద్యారణ్య ఆవాసం, మడికొండ, వరంగల్ జిల్లా - బాలురు : 22
2. సమర్థ రామదాసు ఆవాసం, సారంగపూర్, నిజామాబాద్ - బాలురు : 06

● **పాఠశాలలు : 5** **మొత్తం విద్యార్థులు : 873**

1. శ్రీ కేశవ శిశుమందిర్, కొల్లంపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా - విద్యార్థులు : 440
2. శ్రీ కేశవ శిశు విద్యామందిర్, కందకుర్తి, నిజామాబాద్ జిల్లా - విద్యార్థులు : 142
3. మాతృశ్రీ ఉచిత పాఠశాల, సారంగపూర్, నిజామాబాద్ జిల్లా - విద్యార్థులు : 084
3. శ్రీ వేదవ్యాస పబ్లిక్ స్కూల్, మడికొండ, వరంగల్ జిల్లా - విద్యార్థులు : 056
4. శ్రీ మాధవ విద్యాలయం, బాలాజీనగర్, సికింద్రాబాద్ - విద్యార్థులు : 151

**కౌశలం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ :**

ఉద్యోగ సముపార్జనకు, స్వతంత్ర జీవనానికి సాంకేతిక శిక్షణ నేటి ఆధునిక కాలంలో అత్యవసరం. సాంకేతిక శిక్షణను పొందిన వారికి ఆత్మవిశ్వాసంతో, ఆత్మస్థైర్యంతో స్వావలంబన జీవనం సుసాధ్యం. స్వశక్తితో జీవించడానికి కావలసిన వివిధ రకాలైన సాంకేతిక శిక్షణను సేవాభారతి స్థానిక అవసరాలకు అనుగుణంగా రూపొందించి శిక్షణను ఇస్తున్నది.

**మడికొండ, వరంగల్ జిల్లా :** **లబ్ధిదారులు : 35 మంది**

2015 డిసెంబర్ మాసం నుండి గోద్రేజ్ ఒకేషనల్ ట్రైనింగ్ స్కూల్ వారి సౌజన్యంతో రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, ఎయిర్ కండిషనర్, ఎలక్ట్రానిక్ ఒవెన్ మున్నగు గృహోపకరణములలో మూడు నెలల శిక్షణను 14 బ్యాచ్‌లకు ఇవ్వడం జరిగింది. ఈ కోర్సుల్లో శిక్షణ పొందిన 220 మందిలో 122 మంది గోద్రేజ్, ఐ.ఎఫ్.బి., శామ్‌సంగ్, వీడియోకాన్, ఎల్‌జి, వోల్టాస్ కంపెనీలలో ఉద్యోగం పొందినారు. మిగిలినవారు స్వంత షాపు లేదా ఇతర షాపులలో పనిచేయుచున్నారు. ఈ సంవత్సరం 35 మంది శిక్షణను పొందినారు.

**కుట్టు శిక్షణ – మహబూబ్‌నగర్ :** **లబ్ధిదారులు : 23 మంది మహిళలు**

మహబూబ్‌నగర్ బండమీదిపల్లెలోని సాందీపని ఆవాస భవనంలో రెండు బ్యాచుల్లో 23 మందికి కుట్టు శిక్షణను ఇవ్వడం జరిగింది.

**కుట్టు శిక్షణ – మడికొండ :** **లబ్ధిదారులు : 27 మంది**

మడికొండలోని కొచ్చి కృష్ణమూర్తి ప్రాంగణంలోని విద్యారణ్య భవనంలో 25 మంది మహిళలకు రెండు బ్యాచుల్లో కుట్టు శిక్షణను ఇవ్వడం జరిగింది.

✦ **సికింద్రాబాద్ – బాలాజీనగర్ – కుట్టుశిక్షణ :** **లబ్ధిదారులు : 40 మంది మహిళలు**

సికింద్రాబాద్‌లోని బాలాజీనగర్ బస్తీలోని మాధవ విద్యాలయం భవనంలో 240 మంది మహిళలకు 6 బ్యాచుల్లో వివిధ రకాలైన దుస్తులు కుట్టుటలో శిక్షణను ఇవ్వడం జరిగింది. వీరిలో చాలామంది స్వయం ఉపాధిగా బ్యాంకుల నుండి ఋణాలను పొంది, కుట్టు మిషన్‌ను ఇంటివద్దనే ఏర్పాటుచేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ సంవత్సరం 40 మంది కుట్టు శిక్షణను పొందారు.

✦ **బోయినపల్లి – కుట్టుశిక్షణ :** **లబ్ధిదారులు : 18 మంది మహిళలు**

2019 ఫిబ్రవరి నుండి కుట్టు శిక్షణ, మగ్గం వర్క్‌లో 84 మంది మహిళలకు శిక్షణను ఇవ్వడం జరిగింది. బోయినపల్లి పరిసర ప్రాంతాలలో దిగువ మధ్యతరగతి, అల్పాదాయ కుటుంబాలకు ఈ శిక్షణ ఆలంబనగా ఉంటున్నది. మహిళలు శిక్షణపట్ల ఆసక్తిని చూపుతున్నారు. ఈ సంవత్సరం సెట్విన్‌వారు నిర్వహించిన పరీక్షలో 9 మంది ఉత్తీర్ణులైనారు.

● **కుట్టుశిక్షణ – చర్లపల్లి :** **లబ్ధిదారులు : 17 మంది మహిళలు**

హైదరాబాద్‌లోని చర్లపల్లిలో నవంబర్ మాసంలో ప్రారంభించడం జరిగింది. ఈ కేంద్రం ద్వారా 17 మంది మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించడం జరిగింది.

✦ **కూకట్‌పల్లి – కుట్టుశిక్షణ :** **లబ్ధిదారులు : 84 మంది మహిళలు**

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో 1995 సం॥రం నుండి మహిళా సాధికారితలో భాగంగా 2500 మంది మహిళలకు కుట్టుశిక్షణ, ఎంబ్రాయిడరీ, మగ్గంవర్క్, మిషన్ ఎంబ్రాయిడరీ మున్నగు విషయాలలో శిక్షణను ఇవ్వడం జరిగింది. వీరిలో చాలామంది స్వంతంగా కుట్టు శిక్షణ ద్వారా ఉపాధి పొందుచున్నారు. ఆత్మవిశ్వాసంతో జీవిస్తూ తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. 400 మంది ఇంటివద్దనే ఉండి, ఉపాధి పొందుచుండగా మిగతావారు వివిధ సంస్థల్లో పనిచేస్తున్నారు. ఈ సంవత్సరం 80 మంది టైలరింగ్, 4గురు మగ్గం వర్క్‌లో శిక్షణ పొందారు. 5గురు సెట్విన్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.

✦ **కంప్యూటర్ శిక్షణ – మహబూబ్‌నగర్ :** **లబ్ధిదారులు : 23 మంది మహిళలు**

మహబూబ్‌నగర్, బండమీదిపల్లె సాందీపని ఆవాసంలో 23 మందికి M.S.Office, D.T.P., Internet నందు శిక్షణను యివ్వడం జరిగింది.

● **ఉచిత బోధనా తరగతులు : (Study Centers) : 26** **మొత్తం విద్యార్థులు : 390**

ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 10వ తరగతి చదువుచున్న పేద విద్యార్థులకు సాయంత్రం 6 గం॥ల నుండి 8 గం॥ల వరకు ప్రతిరోజు 2 గం॥లపాటు చదివించడం, ఇంటిపని చేయించడం, వారికి చదువులో వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం జరుగుచున్నది. చదువుతోపాటు సంస్కారం, దేశభక్తి, మహాపురుషుల జీవిత చరిత్రలను తెలియజేయడం జరుగుచున్నది. ప్రతినెల రెండవ శనివారం అభ్యాసిక నిర్వహించుచున్న నిర్వాహకులకు ప్రశిక్షణనిచ్చి, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి జరుగుతున్నది.

## ● కిశోరీ వికాస కేంద్రాలు : 213 లబ్ధిదారులు : 5348

కిశోరి వికాస్ 2005 సం॥రంలో ప్రారంభించబడింది. ఈ కిశోరి వికాస్ కేంద్రాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 10వ తరగతి చదువుచున్న 12 నుండి 16 సం॥రాల వయస్సుగల బాలికలకు ప్రతిరోజు పాఠశాల తర్వాత రెండుగలంటలపాటు విద్య, వృత్తివిద్య, స్వీయరక్షణ, గృహవైద్యం, యోగ, సంస్కారం, దేశభక్తి మున్నగు విషయాలలో శిక్షణను ఇవ్వడం జరుగుచున్నది. ఈ శిక్షణ ద్వారా బాలికలను ఉత్తమ మహిళలుగా తీర్చిదిద్దడం, చక్కటి కుటుంబ వ్యవస్థ, తద్వారా సుసంపన్న సమాజ నిర్మాణానికి కృషి చేయడం జరుగుచున్నది.

ఈ కిశోరి వికాస్ కేంద్రాలలో 213 మంది నిర్వాహకులు, 32 మంది పర్యవేక్షకులు, 12 మంది సమన్వయ కార్యకర్తలు 93 బస్తీల్లో, 46 గ్రామాల్లో మొత్తం 139 స్థలాల్లో నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ కేంద్రాలు కుటుంబ సమస్యల పరిష్కార సలహా కేంద్రాలుగా కూడా ఉపయోగపడుచున్నవి. కార్యకర్తలుగా పనిచేసినవారిలో 71 మంది యోగ సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేశారు. ముగ్గురు గురుకుల ఉపాధ్యాయులుగా, 23 మంది ప్రైవేట్ ఉపాధ్యాయులుగా, 2 ఆశా వర్కర్లుగా, ముగ్గురు మహిళా కానిస్టేబుల్స్ అయ్యారు. GGK, Tech for Seva, Combat, AT&T కార్పొరేట్ సంస్థలు కిశోరి వికాస కేంద్రాలను సందర్శించారు. ఈ సం॥రం డెంగ్యూ నివారణ హోమియో మందులను 3400 మందికి కిశోరి వికాస్ కేంద్రాల ద్వారా పంపిణీ చేశారు. కిశోరి కేంద్రాలు నిర్వహించే నిర్వాహకులకు ప్రతినెల ప్రశిక్షణ తరగతులు నిర్వహించబడును. ఈ శిక్షణా తరగతులలో సమాజంలో వివిధ విషయాలలో గుర్తింపుపొందిన వ్యక్తుల ద్వారా వీరికి శిక్షణను ఇవ్వడం జరుగుచున్నది.

**2019 వేసవి సెలవుల్లో కిశోరి విస్తారికలు 5 బస్తీల్లో 4 కిశోరి కేంద్రాలు, 2 బాల సంస్కార కేంద్రాలు, 3 మాతృమండలులు నిర్వహించారు. వీటిద్వారా 220 మంది లబ్ధిపొందారు.**

## ● బాల సంస్కార కేంద్రాలు 143 : మొత్తం విద్యార్థులు : 2860

వారంలో ఒకరోజు 4వ తరగతి లోపు చదువుచున్న పిల్లలకు గేయాలు, కథలు, నృత్యాలు, ఆటలు-పాటలు నేర్పిస్తూ వారికి పరిశుభ్రత, సంస్కారం, క్రమశిక్షణ, సమయపాలన, పర్యావరణం మున్నగు విషయాలలో శిక్షణను ఇస్తూ వారిని ఉత్తమలుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుచున్నది.

## సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల - 36 పాఠశాలలు లబ్ధిదారులు : 24595

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు ప్రయోగాలు చేసి చూపడం, నిర్వహించడం గగన కుసుమమే. ప్రయోగాలు విద్యార్థులలోని ఆలోచనలకు పదునుపెట్టి నిద్రాణమైన శక్తిని మేల్కొలుపుతాయి. తద్వారా వారికి కొత్త విషయాలు తెలుసుకోవాలని, చదువుపట్ల ఆసక్తిని కలుగచేస్తాయి. సేవాభారతి ఇటువంటి వారికి చేయూతనివ్వడానికి సంచార ప్రయోగశాలను నిర్వహిస్తున్నది. వివిధ ప్రయోగాలను నిర్వహించడం, పిల్లలచేత నిర్వహింపచేయడం జరుగుచున్నది. ఈ సంవత్సరం బాలబాలికలకు విడివిడిగా సైన్స్ వర్క్‌షాపులు నిర్వహించడం జరిగింది. ఈ సంచార ప్రయోగశాల ద్వారా ఆయా పాఠశాలల్లో డ్రాప్ అవుట్ తగ్గింది. విజ్ఞానశాస్త్రంపట్ల అవగాహన, చదువుపై శ్రద్ధ పెరిగింది. చదువులో ప్రగతి కనపడుచున్నది.

36 పాఠాశాలల్లో 6, 7, 8, 9, 10 తరగతులు చదువుచున్న విద్యార్థులకు ఈ సంచార ప్రయోగశాల ఎంతగానో ఉపయోగపడుచున్నది.

**● సంచార వైద్యశాల (సంజీవని) :** **లబ్ధిదారులు : 6145**

హైదరాబాద్ మహానగరంలోని నిరుపేదల బస్తీల్లో వారి వాకిలి ముంగిటలోనే నిపుణులైన వైద్యులచేత ఉచితవైద్య చికిత్స, ఉచితమందుల పంపిణీ చేస్తూ ఆరోగ్యవంత సమాజం కొరకు సేవాభారతి కృషిచేయుచున్నది.

**వారంలో ఒకసారి**

ప్రతి గురువారం సాయంత్రం మేకలమండి, జియాగూడ, హైదరాబాద్‌నందు డా॥శ్రీహరిగారి సహకారంతో వైద్య శిబిరం 40 మందితో.

**రామంతపూర్, హైదరాబాద్** **35 మందికి**

ప్రతి శుక్రవారం సాయంత్రం యాదయ్య హోటల్ దగ్గర

**15 రోజులు ఒకసారి వైద్య శిబిరం**

ఆదివారం ఉదయం – ప్రభుత్వ పాఠశాల, శ్రీరాంనగర్‌కాలనీ, కాటేదాన్, హైదరాబాద్ 70 మందికి

ఆదివారం ఉదయం – హనుమాన్ నగర్ దేవాలయం దగ్గర, రాజేంద్రనగర్ 40 మందికి

డా॥ భార్గవాచార్యులు సహకారంతో

ఆదివారం సాయంత్రం – కేశవనగర్, గౌలిదొడ్డి, గచ్చిబౌలి 150 మందికి

వాజిద్ నగర్, గౌలిదొడ్డి, దేవేంద్రనగర్, బోడుప్పల్ 70 మందికి

డా॥ ప్రదీప్ సహకారంతో

చెంగిచర్ల డా॥ హరిప్రసాద్ సహకారంతో 70 మందికి

సోమవారం ఉదయం – సేతుగంగ, చాంద్రాయణగుట్ట 40 మందికి

బుధవారం – పార్థివాడ 40 మందికి

– డా॥ భార్గవాచార్యుల సహకారంతో

సోమవారం సాయంత్రం – బుద్వేల్

డా॥ ఉష సహకారంతో 70 మందికి

**● ఉచిత డయాబెటిక్ (మధుమేహవ్యాధి) వైద్యశిబిరం :** **లబ్ధిదారులు : 3260**

సేవాభారతి భవనం, నింబోలిఅడ్డ, కాచిగూడ, హైదరాబాద్ నందు గత 23 సం॥రాలుగా ప్రఖ్యాత మధుమేహవ్యాధి నిపుణులు డా॥ మోదిగారి సహకారంతో ప్రతినెల రెండవ గురువారం ఉచిత డయాబెటిక్ వైద్యశిబిరం నిర్వహించబడుచున్నది. ఈ శిబిరం ద్వారా హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల నుండి నిరుపేద మధుమేహ వ్యాధి పీడితులు వచ్చి ఉచితంగా వైద్యసేవలు పొందుచున్నారు.

**● ఉచిత హోమియో వైద్య శిబిరం :** **లబ్ధిదారులు : 1620**

హైదరాబాదు కాచిగూడ నింబోలిఅడ్డలోని సేవాభారతి భవనంలో ప్రతి సోమ, బుధవారాలు ప్రముఖ హోమియో వైద్యులు డా॥ ఆర్.వి.కృష్ణమూర్తిగారి సహకారంతో గత 9 సంవత్సరాలుగా కాచిగూడ పరిసర ప్రాంతాలలోని నిరుపేదలకు ఉచితంగా వైద్యసేవలు, మందులు పంపిణీ చేయడం జరుగుచున్నది.

**● ప్రభుత్వ వైద్యశాలల్లో సహాయతా కేంద్రాలు (Help Desks) : 6　　　లబ్దిదారులు : 8,45,000**

హైదరాబాద్ మహానగరంలోని ప్రముఖ ప్రభుత్వ వైద్యశాలలైన గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, కోఠి మెటర్నిటి, నాంపల్లి, వనస్థలిపురం రోగుల సహాయార్థం సహాయతా కేంద్రాలు (Help Desks) ఏర్పాటు చేయడమైనది. రోగులకు అవసరమైన సమాచారం అందించడం, నిరాశ్రితులకు స్వయంగా దగ్గరుండి వైద్యం చేయించడం జరుగుతోంది. ఔట్ పేషెంట్ విభాగంలో అవసరమైన సమాచారం అందించడంతోపాటు, చికిత్స పొందుచున్నవారి భయాందోళనలు దూరంచేసి వారికి అండగా వుండి ఆదరించడం జరుగుచున్నది. గాంధీ ఆసుపత్రి ప్రసూతి విభాగంలోని గర్భిణీలకు, బాలింతలకు రాత్రి 9 గం॥ల వరకు అవసరమైన సేవలు, అవసరమైన దుస్తులను పంపిణీ చేయడం జరుగుచున్నది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో అవసరమైన వారికి ఉచితంగా వీల్‌ఛైర్స్ సమకూర్చడం జరుగుచున్నది. గాంధీ ఆసుపత్రిలో ప్రతిరోజు 1200 మందికి ఉచితంగా త్రాగునీరు (మంచినీరు) సరఫరా చేయడం జరుగుచున్నది.

**● షెల్టర్ హోమ్ – గాంధీ ఆసుపత్రి :　　　లబ్దిదారులు : 75,320**

వివిధ రాష్ట్రాలలోని దూర ప్రాంతాల నుండి వైద్య చికిత్సకోసం వచ్చే వ్యాధిగ్రస్తులు, వారి సహాయకులు ఔట్ పేషెంట్ విభాగం ముగియడం, వ్యాధి నిర్ధారిత పరీక్షల నివేదికల ఆలస్యం, చికిత్స పొడిగించబడడం కారణంగా అనుకోని అవాంతరాల వలన బయట హోటల్స్‌లో, లాడ్జ్‌ల్లో వుండటానికి ఆర్థిక స్తోమతలేని పేదలు నిలువ నీడలేక రోడ్లమీద దీనంగా కాలం గడుపుచున్నారు. ఈ అసౌకర్యాలను గుర్తించిన సేవాభారతి గాంధీ ఆసుపత్రి ఆవరణలోని శివానంద ఆశ్రమంవారి రెండంతస్తుల భవనంలో 2014 నవంబర్ నుండి సేవాభారతి, జనహిత సేవాట్రస్ట్ ద్వారా షెల్టర్ హోమ్‌ను నిర్వహించు చున్నది.

దీనిలో సామాన్లు భద్రపరచుకోవడానికి లాకర్ సౌకర్యం మరియు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఉచితంగా అందించబడుచున్నది. ప్రతిరోజు 225 మంది షెల్టర్ హోమ్‌ను; ప్రతిరోజు 180 మంది అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయాలను వినియోగించుకుంటున్నారు. కరోనా సందర్భంగా లాక్‌డౌన్ సమయంలో ఇద్దరు డాక్టర్లకు, 40 మంది నర్సులకు, 45 మంది నాల్గవ తరగతి ఉద్యోగులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలను కల్పించడం జరిగినది.

**రక్తదానం :　　　లబ్దిదారులు : 1100**

అత్యవసర సమయాలలో రక్తం లభించక అసువులుబాసిన వారున్నారు. శస్త్ర చికిత్సల్లో రక్తం లభించక వాయిదా పడడం, రక్తహీనత, తలసేమియా వ్యాధులకు రక్తం ఆవశ్యకత ఎంతోవుంది. సేవాభారతి రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్తాని సేకరించడం, ప్రస్తుతం 5000 మందితో రక్తదాతల సూచి తయారుచేసి, వారంలో 25 మందికి, సంవత్సరంలో 1100 మందికి రక్తం అందించి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడగలుగుచున్నది.

**● ఉచిత దుస్తుల పంపిణీ – బాలాజీనగర్ :　　　లబ్దిదారులు : 2500**

చాలీ చాలని ఆదాయంతో మంచి దుస్తులు, శుభ్రమైన దుస్తులు ధరించడం కొందరికి తీరని కోరికే. అటువంటి వారి ఇంటిలో సంతోషాన్ని నింపటానికి సేవాభారతి మేడ్చల్ జిల్లా, షామీర్‌పేట మండలం, బాలాజీనగర్‌లోని మాధవ విద్యాలయం కేంద్రంగా ప్రతి బుధవారం నిరుపేదలకు ఉపయోగంలో ఉన్న మంచి దుస్తులను 2016 సం॥రం నుండి 2020 మార్చి వరకు 8000 మందికి పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రతి ఆదివారం బాలాజీనగర్ చుట్టుప్రక్కల పేదలున్న బస్తీలకు వెళ్ళి, మార్చి 31, 2020 వరకు 4000 మందికి మంచి దుస్తులను పంపిణీ చేయడం జరిగింది.

## సంచార జాతులు :

సనాతన భారతీయ గ్రామీణకళలనే తమ వృత్తి, ప్రవృత్తిగా మార్చుకుని తమలోని బాధలను కడుపులోనే దాచుకుని, అందరి ముఖాలలో చిరునవ్వులను పంచుతూ సమాజంలో కీలకపాత్ర పోషించిన కళాకారులు. ఆటలు, పాటలు, పద్యాలు, విన్యాసాలు చేసినా ఎందరో మహాపురుషుల, పురాణ పురుషుల కథలను గానాలు చేసినా వినేవారు లేక, తమ గాథలను వినిపించుకునేవారు లేక, కూడు, గూడులేని, ఏ ఆలంబనకు నోచుకోని కడు దయనీయ హృదయవిదారకర పరిస్థితుల్లో ఆరుబయట బ్రతుకులు వెళ్ళదీస్తున్న సంచార జాతులు. వీరి దరికి ఏ ప్రభుత్వ పథకాలు రావు. వీరిని పట్టించుకునే అధికార్లు లేరు. ఈ సంచార జాతులలో బాలసంతు, భాగోతులు, బుర్రకథలు, దొమ్మరులు, గడ విన్యాసాలు, పాములాటలు, కాటికాపరులు, బుడబుక్కలు, గంగిరెద్దులు, మొండిబండలు, యక్షగానం, వీరనాట్యం మున్నగువారు. వీరిలో అక్షరాస్యత 5% కూడా లేదు. భారతదేశంలోని మొత్తం సంజార జాతుల్లో పధ్నాలుగు శాతం తెలంగాణలోనే ఉన్నాయి.

సేవాభారతి వీరిలో అక్షరాస్యత కొరకు 12 అభ్యాసిక కేంద్రాలను వీరి బస్తీల్లోనే నిర్వహిస్తున్నది. వీరి సమగ్ర అభివృద్ధికోసం సేవాభారతి వివిధ ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు వెళ్ళడానికి ప్రయత్నం చేస్తున్నది. ఈ సంవత్సరం నుండి ఈ ప్రయత్నానికి నాంది పలికింది.

### వివిధ జిల్లాల్లోని గ్రామాల్లో నిర్వహించబడుచున్న సేవా కార్యక్రమాల వివరాలు

| సేవాకార్యక్రమాలు | నిజామాబాద్‌జిల్లా కందకుర్తి | భద్రాద్రిజిల్లా చర్ల | నిర్మల్‌జిల్లా నిర్మల్ | మొత్తం |
|---|---|---|---|---|
| సంస్కారకేంద్రాలు | 27 | 08 | 18 | 53 |
| అభ్యాసికలు | 10 | 12 | – | 12 |
| బోధనాతరగతులు | – | – | – | – |
| కిశోరివికాస్ | 02 | – | 02 | 04 |
| సంచీ గ్రంథాలయాలు | 03 | – | 06 | 09 |
| నారాయణ సేవ | 04 | – | 02 | 06 |
| మొత్తం | 46 | 20 | 28 | 94 |

# 2019-20 సం॥ర కార్యక్రమ వివరాలు

* **ఏప్రిల్ 19, 20** : సేవాభారతి పూర్తిసమయ కార్యకర్తల సమావేశాలు – సాందీపని ఆవాసనం – బండమీదపల్లె, మహబూబ్‌నగర్‌లో రెండురోజులపాటు నిర్వహించబడినవి. ఈ సమావేశాలలో భారతీయ సంస్కృతి–విలువలు, మూల్యాంకనం, రాబోవు సంవత్సర కార్యక్రమాల ప్రణాళికల గురించి నిర్ణయాలు చేయడం జరిగింది. ఈ సమావేశాలలో వివిధ ప్రకల్పాల నుండి 34 మంది పూర్తిసమయ కార్యకర్తలు పాల్గొన్నారు.

* **మే 13** : సేవాభారతి మార్గదర్శనంలో నిర్వహించబడుచున్న వివిధ ఆవాసాల్లో 61 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులైనారు. వారిలో అత్యుత్తమ జి.పి.ఎ. సాధించినవారు –

  కార్తిక్‌సాయి 9.7; కట్టా యశ్వంత్ 9.7; ఆలె పవన్ 9..33; బిదుర బాలయ్య 9.2; జి.ఆర్.ప్రశాంత్ 9.0; ఈశ్వర్ 9.0; దొడ్డ మహేశ్ 9.0 సాధించారు.

  కిశోరి వికాస్ కేంద్రాలనుండి 263 మంది బాలికలు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులైనారు. వీరిలో 9.7 – 1; 9.2 – 29; 8.0 నుండి 9.0 జిపిఎ సాధించినవారు 103 మంది ఉన్నారు.

* **మే 17** : ఒరిస్సా రాష్ట్రంలోని పూరి, బ్రహ్మంగిరి, దండ ముకుందపూర్, నిమపద, భువనేశ్వర్, సోరస్, బలిపట్నం, జట్ని, మహానందిలో ముంచెత్తిన తుఫాను బాధితులకు ఆర్థిక సహాయంగా రూ.5,00,000లు విరాళంగా ఇవ్వడం జరిగింది.

* **జూన్ 24** : మహేంద్ర ఫైనాన్స్ కార్పొరేషన్‌వారు సేవాభారతి నిర్వహిస్తున్న సంచార వైద్యశాలకు మహేంద్ర బొలెరో వాహనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేంద్ర రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనుజ్ మెహ్రా, మహేంద్ర కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ ఆనంద్ మహేంద్ర, వినయగం డి.జి.ఎం.–హెచ్.ఆర్. శ్రీ విజయకుమార్, మేనేజర్ – హెచ్.ఆర్. మహేంద్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు సేవాభారతి ప్రాంత కార్యదర్శులు శ్రీ ప్రభల రామ్మూర్తి, శ్రీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

* **జూన్ 28** : సేవాభారతి నిర్వహిస్తున్న కిశోరి వికాస్ కేంద్రాలు మరియు ఉచిత వసతి గృహాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధికంగా 9.0–10 జిపిఎ సాధించిన 64 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసాపత్రము మరియు నగదు బహుమతి పటాన్‌చెరువులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఇవ్వడం జరిగింది.

* **జూలై 27** : హైదరాబాద్ మహానగరం జియాగూడ నారాయణ ఆశ్రమం గోశాలలో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు శ్రీ రాజాసింగ్ పాల్గొని పేదలకు వైద్యసేవలు అందించడానికి ముందుకు వచ్చి సేవాభారతి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ వైద్య శిబిరం ద్వారా 275 మందికి చికిత్స అందించారు. వీరిలో ఇసిజి–35; డయాబెటిక్–70; హిమోగ్లోబిన్–175 మందికి వ్యాధి నిర్ధారిత పరీక్షలు చేశారు. ప్రముఖ గైనకాలజిస్టు డా॥హరి అనుపమ, ఇతర 6 మంది డాక్టర్లు సిబ్బందితో ఈ శిబిరంలో సేవలు అందించారు.

* **ఆగస్టు 2** : సేవాసంగం – 2019 ఏర్పాట్లకోసం హైదరాబాద్ సోమాజిగూడలోని హోటల్ క్షత్రియలో స్వాగత సమితి ఏర్పాటు చేయడమైనది.

* **ఆగస్టు 3** : సేవాభారతి మార్గదర్శనంలో తెలంగాణ ప్రాంతంలోని వివిధ ప్రకల్పాల కార్యవర్గ సభ్యుల సమావేశాలు ఆగస్టు 3వ తేదీన వాత్సల్య సింధు ఆవాసం – ఉప్పరిగూడ, మౌలాలి, హైదరాబాద్‌నందు నిర్వహించబడినవి. ఈ సమావేశాలలో 12 ఉచిత వసతి గృహాలు, 4 పాఠశాలలు, ఇతర ప్రకల్పాల నుండి 54 మంది వివిధ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశాలలో ప్రముఖ న్యాయవాది శ్రీ కె.లక్ష్మణ్ జె.జె. చట్టం గురించి విపులంగా విశదీకరించారు. చార్టర్డ్ అకౌంటెంట్ శ్రీ కస్తూరి రంగన్ స్వచ్ఛంద సంస్థలకు జమాఖర్చుల నిర్వహణ ఆవశ్యకతను గురించి వివరించారు. కార్యవర్గాలు, కార్యకర్తల సమన్వయం, గురించి ప్రాంత కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యంగారు సమాజ సమగ్రాభివృద్ధి కొరకు, సేవాసంగం జట్టు నిర్వహణ గురించి ప్రాంత సేవా ప్రముఖ్ శ్రీ వాసు గారు విశదపరిచారు.

* **ఆగస్టు 7** : ఆగస్టు 7 నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు మూడు జట్లకు ఒక్కొక్క జట్టుకు 10 మంది చొప్పున 30 మంది కిశోరి కేంద్రాల నిర్వాహకులకు వారం రోజులపాటు ప్రకృతి సేద్యంలో సేవాభారతి కార్యవర్గ సభ్యులు శ్రీమతి చెన్నమనేని పద్మగారు జగిత్యాల జిల్లా రాయకల్ మండలం, బోర్నపల్లి గ్రామంలోని తమ వ్యవసాయ క్షేత్రంలో నిపుణులైన శిక్షకులతో ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించి శిక్షణను ఇవ్వడం జరిగింది.

* **ఆగస్టు 28** : సేవాభారతి వివిధ ఆవాసాలు, ఇతర పూర్తిసమయ కార్యకర్తలు ఒక్కరోజు సమావేశాలు వాత్సల్య సింధు ఆవాసం, మౌలాలి, హైదరాబాద్‌నందు నిర్వహించబడినవి. ఈ సమావేశాలలో సెప్టెంబర్‌లో జరుగబోయే సేవాసంగం నిర్వహణ, తయారి మున్నగు విషయాల గురించి విస్తృతంగా చర్చించడం జరిగింది. ప్రాంత సేవా ప్రముఖ్ శ్రీ వాసుజీ, ప్రాంత కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యంగారు మార్గదర్శనం చేశారు.

* **సెప్టెంబర్ 5** : దేవేంద్ర ఫౌండేషన్‌వారి సహకారంతో సేవాభారతి పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితిని పురస్కరించుకొని 5000 మట్టితో తయారుచేసిన గణపతులను హైదరాబాద్ మహానగరంలో పంపిణీ చేయడం జరిగింది.

* **సెప్టెంబర్ 14, 15** : సేవాభారతి ఆధ్వర్యంలో హైదరాబాద్ నారాయణగూడలోని కేశవ స్మారక ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సేవాసంగం – 2019ను సెప్టెంబర్ 14, 15 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించడం జరిగింది. ఈ సేవాసంగంను ప్రారంభిస్తూ రా.స్వ.సంఘ్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ శ్రీ శ్యామ్‌కుమార్‌జీ సేవా ఆవశ్యకత, సేవా ఉద్దేశం, సేవ ద్వారా సమాజంలో జరుగవలసిన మార్పు గురించి వివరించారు. శితికంఠానంద స్వామీజీ, రామకృష్ణ మఠం, భాగ్యనగర్ కర్మయోగం ద్వారా "దరిద్ర దేవోభవ, రోగి దేవోభవ" అని స్వామి వివేకానందుడు హితబోధ చేశారని అదే తారకమంత్రంగా సేవకు మనం కదలాలని పిలుపునిచ్చారు. మొదటిరోజు నిర్వహించబడిన మహిళా సదస్సులో 1000 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ మహిళా సదస్సులో స్త్రీవిద్య, సామాజిక సంస్కరణలు, శిక్షణ, భారత సమాజంలో మహిళల ప్రముఖపాత్ర – వీటి గురించి శ్రీ కాచం రమేశ్, ప్రాంత కార్యవాహ్, రా.స్వ.సంఘ్, మాతా పూర్వి చైతన్య వివరించారు. రెండవరోజు సామాజిక పరివర్తనలో ఉపాధ్యాయుల పాత్ర, సమావేశాల్లో గ్రామీణ విద్యలో ఉపాధ్యాయిని పాత్ర గురించి వందేమాతరం ఫౌండేషన్ స్థాపకులు శ్రీ తంగెళ్ళపల్లి రవీందర్; వ్యసనముక్త సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు శ్రీ సూర్యనారాయణగారు వివరించారు. ఈ సమావేశాల్లో 228 స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి. ప్రాజెక్టు నిర్వహణ, ట్రాకింగ్, ఆర్థిక, సోషల్ మరియు నిర్వహణ ఆవశ్యకత గురించి నిపులైన వారిచేత శిక్షణను ఇప్పించడం జరిగింది.

  సమాజంలో వివిధ సేవాకార్యక్రమాలను స్ఫూర్తివంతంగా నిర్వహిస్తున్న ప్రతినిధులను సన్మానించారు. ముగింపు సమావేశంలో అంతర్జాతీయ ప్రముఖ్ శ్రీ రవికుమార్ అయ్యర్, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ కిషన్‌రెడ్డి నూతన సమాజ నిర్మాణంలో స్వచ్ఛంద సంస్థలు ప్రముఖపాత్ర పోషించాలన్నారు. దక్షిణ మధ్య క్షేత్ర సేవా ప్రముఖ్ శ్రీ ఎక్కాల చంద్రశేఖర్, శ్రీ వాసుగారు ప్రాంత సేవా ప్రముఖ్, సేవాభారతి ప్రాంత కార్యవర్గం పాల్గొన్నారు. ఈ సేవాసంగం నిర్వహణకు ఎస్‌బిఐ, ఓఎన్‌జిసి, వసుధ ఫార్మా ఆర్థిక సహాయం అందించారు.

* **సెప్టెంబర్ 21** : మంచిర్యాలలో సేవాభారతి, యూత్‌ఫర్ సేవ, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్థానిక కళాశాలల్లోని 300 మంది విద్యార్థులలో స్థానిక రాంచెరువు పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంను జాయింట్ కలెక్టర్ శ్రీ సురేందర్‌రావు అభినందించారు.

* **అక్టోబర్ 1** : వరంగల్‌లో ప్రముఖ ఎం.జి.ఎం. ఆసుపత్రినందు షెల్టర్ హోం నిర్వహించుటకు కార్యాచరణ కొరకు స్థానిక కార్యవర్గంను ఏర్పాటుచేయడమైనది.

| | |
|---|---|
| అధ్యక్షులు | : డా॥ కాటం రాంకుమార్ రెడ్డి |
| ఉపాధ్యక్షులు | : శ్రీ దుందిగల్ల సుధీర్‌కురామ్ |
| కార్యదర్శి | : శ్రీ మెరుగు హన్మారెడ్డి |
| సహకార్యదర్శి | : శ్రీ బూర రాంచందర్‌రావు |
| కోశాధికారి | : డా॥ లక్ష్మీరమ |
| సభ్యులు | : శ్రీ సొనాలి కరణ్, శ్రీమతి కాసర్ల వసుంధర, డా॥పి.కృష్ణ. |

**∗ నవంబర్ 1** : సేవాభారతి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలోని ప్రభుత్వ ఎస్.సి., బి.సి. వసతి గృహాలలోని 150 మంది విద్యార్థులకు శీతాకాలం చలినుండి రక్షణకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.

**∗ నవంబర్ 10, 11** : సేవాభారతి పూర్తి సమయ కార్యకర్తల సమావేశాలు 2019 నవంబర్ 9, 10 తేదీలలో రెండు రోజులపాటు వాత్సల్య సింధు ఆవాసం, మౌలాలి, హైదరాబాద్‌నందు నిర్వహించబడినవి. ఈ సమావేశాల్లో శ్రీ దేవేందర్, ప్రాంత ప్రచారక్, రా.స్వ.సంఘ్; శ్రీ వాసు, ప్రాంత సేవా ప్రముఖ్; శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్; సేవాభారతి ప్రాంత కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం; సేవాభారతి అధ్యక్షులు శ్రీ దుందురపు దుర్గారెడ్డి పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ సమావేశాలకు 9 ఆవాసాలు, 2 పాఠశాలలు, 8 ఇతర ప్రకల్పాలనుండి 39 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

**2020...**

**∗ జనవరి 4,5,6** : సేవాభారతి వివిధ ఉచిత వసతి గృహాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థులకు 3 రోజులపాటు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. తమ పాఠ్యాంశాలను ఎలా చదవాలి? పరీక్షలకు ఎలా తయారుకావాలి? ఆ పాఠ్యాంశాలలోని కఠిన విషయాలను సులభతరంగా నేర్చుకునే విధానంను; ఆయా పాఠ్యాంశాలలో నిపుణులైన ఉపాధ్యాయుల చేత శిక్షణను ఇప్పించడం జరిగింది. ఈ అవగాహన సదస్సును ప్రాంత కార్యవర్గ సభ్యులు శ్రీ బాలేంద్ర పర్యవేక్షించారు. ఆంగ్లం – శ్రీ హన్మంతరావు; గణితం – శ్రీ రోహిత్; తెలుగు – శ్రీ మదన్‌గోపాల్; హిందీ – శ్రీమతి నీరజ; సాంఘికం – శ్రీ మదన్‌మోహన్; సామాన్యం – శ్రీ రోహిత్ ప్రత్యేక శిక్షణను ఇచ్చారు. ఈ సదస్సులో 7 ఆవాసాల నుండి 41 మంది, జిజ్ఞాస నుండి 12 మంది, విద్యావిహార్ పాఠశాల నుండి 25 మంది మొత్తం 78 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**∗ ఫిబ్రవరి 2** : సేవాభారతి బాలికల విద్య, సాధికారతకోసం 4వ విడత 'రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' కార్యక్రమాన్ని గచ్చిబౌలి స్టేడియంలో 2020, ఫిబ్రవరి 2 ఆదివారం ఉదయం 6 గం॥లకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం 21కె, 10కె, 5కె – మూడు విభాగాలలో నిర్వహించబడింది. జస్టిస్ చల్లా కోదండరామ్, డిజిపి & ఛైర్మన్ రోడ్ సేఫ్టీ అధారిటీ శ్రీ కృష్ణప్రసాద్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ రన్ కార్యక్రమంలో 8000 మంది పాల్గొన్నారు. 500 మంది కిశోరి బాలికలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, స్వీయ రక్షణ ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. 600 మంది వాలంటీర్లు ఈ రన్ కార్యక్రమం కొరకు పనిచేశారు. ఈ రన్‌లో గెలుపు సాధించినవారికి అర్జున అవార్డు గ్రహీత, ప్రముఖ చదరంగ క్రీడాకారిణి ద్రోణవల్లి హారిక బహుమతులు అందజేశారు.

Freedom Oil, Global Data, GGK, Electronic Art, NMDC, Cap Gemini, Manjeera Constructions, GEP, EZE Software, MAHA Cement, Quantom,

West Pharma, Horseco, GATI, Intelligence, Zen Technologies, Landmark Hospitals వంటి కార్పొరేట్ సంస్థల CEOలు, అధికార్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

*** ఫిబ్రవరి 4** : కరోనా వ్యాధి నిరోధక హోమియో మందులను శామీర్‌పేట మండలం బాలాజీనగర్ బస్తీల్లో 1500 మందికి సేవాభారతి పంపిణీ చేయడం జరిగింది.

*** ఫిబ్రవరి 19** : జిజ్ఞాస ఆత్మీయ సమ్మేళనం వాత్సల్య సింధు ఆవాసం, మౌలాలి, హైదరాబాద్‌లో నిర్వహించ బడింది. సమావేశంలో ప్రభుత్వ సైన్సు ఉపాధ్యాయులు, జిజ్ఞాస కార్యవర్గం, జిజ్ఞాస కార్యకర్తలు పాల్గొన్నారు. ముమ్ముందు అత్యంత ఉన్నతంగా జిజ్ఞాసను తీర్చిదిద్ది, విద్యార్థుల్లో సైన్సుపట్ల విశేష అభిమానానికి కృషి చేయాలన్నారు. లిటిల్ సైంటిస్టుల తయారీకి పాటుపడాలన్నారు.

*** ఫిబ్రవరి 21** : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సైన్స్ ప్రయోగశాల అందుబాటులో ఉండదు. సైన్స్ ప్రయోగాల ద్వారా విద్యార్థుల్లోని సృజనకు పదునుపెట్టవచ్చును. సేవాభారతి మంచిర్యాల కేంద్రంగా సమీప ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల కొరకు సంచార విజ్ఞాన ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ శ్రీమతి భారతి హోళికేరి మంచిర్యాలలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ శ్రీమతి శ్యామలాదేవి, మైనారిటి జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీ సఫ్దర్ ఆలీఖాన్, సేవాభారతి సభ్యులు శ్రీ రఘునాథరావు, జిల్లా సైన్స్ ల్యాబ్ ఇన్‌చార్జి శ్రీ మధు మున్నగువారు పాల్గొన్నారు.

*** ఫిబ్రవరి 23** : ఫిబ్రవరి 23 నుండి అఖిలభారత సేవా ప్రముఖ్ శ్రీ పరాగ్ అభ్యంకర్‌జీ సేవాభారతి ద్వారా నిర్వహించబడుచున్న హన్మకొండలోని శ్రీ వ్యాస ఆవాసం, కూకట్‌పల్లిలోని వివేకానంద వృత్తి విద్యా కేంద్రాలను సందర్శించి సూచనలు చేశారు.

*** మార్చి 25-31** : కరోనా లాక్‌డౌన్ సమయంలో ఉప్పల్ ఇండస్ట్రియల్ ఏరియా బస్తీల్లోని ఒరిస్సా, శ్రీకాకుళం (ఆంధ్రప్రదేశ్) నుంచి వచ్చిన 2000 మంది వలస కార్మికులకు సేవాభారతి ద్వారా పేదలకు నిత్యావసర కిట్లను పంపిణీ చేయడం జరిగింది.

| | |
|---|---|
| మహేశ్వరంలో | - 198 కుటుంబాలకు |
| డబిల్‌గూడ | - 198 కుటుంబాలకు |
| నిజాంపేటబస్తి | - 191 కుటుంబాలకు |
| ఖానాపూర్, గండిపేట | - 70 కుటుంబాలకు |
| ఉప్పుగూడ | - 100 కుటుంబాలకు |

నిత్యావసర కిట్లను సేవాభారతి ద్వారా పంపిణీ చేయడం జరిగింది.

## // భారత్ మాతాకీ జయ్ //